క్లుప్తంగా

'బాల బీమా' ప్రీమియం చెల్లింపు



చెక్కు అందజేస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కేతి రెడ్డి పెద్దారెడ్డి బాలబీమా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించారు. నియోజవకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పిస్తున్న విషయం తెలిసిందే. 2024 సంవత్సరానికి గాను నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో చదువుతున్న దాదాపు 18,891 మంది విద్యార్థులకు రూ.95 వేలను ఆయా మండలాల ఎంఈఓలకు ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి చెక్కు రూపంలో అందజేసారు. కార్యక్రమంలో ఎంఈఓలు నాగరాజు, రామగోవిందురెడ్డి, కాశప్ప, రాముడు, గురుప్రసాద్, ఓబులపతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆదరించండి



ప్రచారం చేస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్/పెద్దపప్పూరు: ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన తాడిపత్రి పట్టణంలోని 4వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌ను మళ్లీ మఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. అలాగే పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోటలో ఆయన ప్రచారం చేశారు. ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య), మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్ రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ పెద్దిరెడ్డి, మండల కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, కోఆప్సన్ సభ్యుడు హాజీవలి, నాయకులు నామనాంకపల్లి రఘునాథరెడ్డి, జనార్దన్ రెడ్డి, బాలక్రిష్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

పెళ్లి కానుకల అందజేత



కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి శారదమ్మ

గుంతకల్లుటౌన్: పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో నివసిస్తున్న కొలిమి ఉలిగయ్య కూతురి వివాహానికి బంగారు తాళిబొట్టు, కాలి మెట్టెలను మంగళవారం ఎమ్మెల్యే వైవీఆర్ సతీమణి శారదమ్మ అందజేశారు. అలాగే పామిడి మండలం దేవరపల్లికి చెందిన ఓబులేసు కుమారుడి వివాహానికి వధువుకు పెళ్లికానుక కింద తాళిబొట్టు, కాలిమెట్టెలను ఎమ్మెల్యే కుమార్తె నైరుతిరెడ్డి అందజేశారు.

ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మృతి



జనార్దన్ (ఫైల్)

తాడిపత్రిటౌన్: పట్టణంలోని గన్నెవారిపల్లి కాలనీకి చెందిన ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కురుబ జనార్దన్ (41) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కొద్ది రోజులుగా అనారోగ్యంగా ఉన్న ఆయన ఇంట్లో తీవ్ర అస్వస్థకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడు శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులున్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులు ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

'ఆసరా'తో మహిళల ఆర్థికాభివృద్ధి





ద్వాక్రా మహిళలకు చెక్కు అందజేస్తున్న శంకరనారాయణ, ఆలూరు సాంబశివారెడ్డి, వీరాంజనేయులు, హాజరైన మహిళా సంఘాల సభ్యులు

- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, సమన్వయకర్త వీరాంజనేయులు, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల: వైఎస్సార్ ఆసరా పథకంతో మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమని అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం అధికారులు నిర్వహించిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి వారితోపాటు రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ ప్రమీల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆసరా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలను సొంత అక్క,చెల్లెమ్మలతో సమానంగా జగనన్న చూసుకుంటున్నారన్నారు. అమ్మఒడి పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు జమస్తున్నారని, విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంతో పాటు మూడు జతల యూనిఫాం, షూ, సాక్స్, బెల్ట్, బ్యాగ్, నోట్‌బుక్స్, టెక్ట్‌బుక్స్‌తో కూడిన విద్యాకానుకను సీఎం జగన్ అందిస్తున్నారు. పాఠశాల చదువు తరువాత ఫీజు రీఎంబర్స్‌మెంట్‌తోపాటు జగనన్న వసతి దీవెన ద్వారా విద్యార్థుల తల్లి ఖాతాల్లోకి ఏడాదికి రూ. 20వేలు జమ చేస్తున్నారన్నారు. అలాగే వైఎస్సార్ చేయుతా ద్వారా 45 సంవత్సరాల నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీల మహిళలకు ఏడాదికి రూ.18,750, కాపు నేస్తం ద్వారా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల మహిళలకు ఏడాదికి రూ.15 వేలు సహాయం అందిస్తున్నారన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 లక్షల మంది మహిళలకు పట్టాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి వారి పేరు పక్కా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారన్నారు. అనంతరం మండల వ్యాప్తంగా ఉన్న 1,058 పొదుపు సంఘాల్లోని 11,449 మంది అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా ద్వారా నాలుగో విడుతలో వచ్చిన రూ.9.51కోట్ల చెక్కును ద్వాక్రా మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ద్వాక్రా మహిళలు సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ మల్లేశ్వరయ్య, కో ఆప్షన్ షాబీరా, ఎంపీటీసీలు శంకర్‌యాదవ్, రాజారెడ్డి, పద్మాకర్‌రెడ్డి, వ్యవసాయ అగ్రి బోర్డ్ చైర్మన్ నాగలింగారెడ్డి, వెంకటరాముడు, కేశవరెడ్డి, డొక్కా క్రిష్టా, మొరుసు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం



నార్పలలో వలంటీర్లను సన్మానిస్తు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల: ఇంటి గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్న వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వలంటీర్ల సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన పలువురు వలంటీర్లను సన్మానించారు. వారు మాట్లాడుతూ ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలందించేలా ముఖ్యమంత్రి జగనన్న వలంటీర్ వ్యవస్థకు శ్రీకారంచుటాన్నారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో వలంటీర్లు చేసిన సేవలు మరవలేనివన్నారు. రాబోయే రోజుల్లో మరింత కష్టపడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ కార్యకర్తలు, నాయకులు లబ్ధి పొందానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చాడే తప్ప రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే పథకాలు తీసుకురాలేదన్నారు. అనంతరం సేవా వజ్ర కింద రాజు, సేవారత్న కింద గంగాభవాని, పుష్పలత, సుభాసిని,రాంబాబు,బ్రహ్మతో పాటు సేవామిత్ర ద్వారా పలువురు వలంటీర్లను సన్మానించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ ప్రమీల, ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లెశ్వరయ్య, కో ఆప్షన్ షాబీరా, నాయకులు నాగలింగారెడ్డి, మొరుసు సంజీవరెడ్డి,కేశవరెడ్డి వెంకటరామిరెడ్డి,గోపాల్‌రెడ్డి డొక్కా క్రిష్టా,ఎంపీటీసీలు,మఖ్యనాయకులు,అధికారులుపాల్గొన్నారు.

ఆంగ్లంపై పట్టు సాధిస్తేనే జీవితంలో రాణింపు



విద్యార్థులకు బహుమతులందజేస్తున్న దృశ్యం

యాడికి: ఆంగ్లంపై పట్టు ఉంటే జీవితంలో రాణించవచ్చని ఎంఈఓ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని వేములపాడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆంగ్ల బోధనోపకరపై ప్రదర్శన నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లంపై పట్టు సాధించాలన్నారు. అనంతరం ఇంగ్లిషులో ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఎన్‌కేసీ సంస్థ మెడల్స్, బహుమతులను అందజేసింది. కార్యక్రమంలో సర్పంచు ఓంకారమ్మ, మాజీ సర్పంచు ప్రదీప్ రెడ్డి, ఎన్‌కేసీ సేవా సమితి అధ్యక్షుడు కమలనాథ్, సభ్యులు మదన్‌మోహన్, పరమేశ్వరాచారి, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు జ్యోతి, అజూర్ సోలార్ పవర్ ప్లాంట్ సిబ్బంది, హెచ్‌ఎం , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటోమోటివ్‌పై అవగాహన

గుత్తి: పట్టణంలోని కోట వీధిలో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులకు మంగళవారం ఆటోమోటివ్‌పై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం సుబహాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న హీరో మోటో కార్ప్ షోరూమ్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. బైక్‌లు, స్పేర్ పార్ట్స్ ఎలా తయారు చేస్తారు? ఎలాంటి స్పేర్ పార్ట్స్ వినియోగిస్తారు? అనే విషయాలను సీనియర్ టెక్నీషియన్ బాబా ఫక్రుద్దీన్, ఒకేషనల్ ట్రైనర్ మదనశేఖర్ వివరించారు.

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు డ్రైనేజీ కాలువలను శుభ్రం చేశారు. రోడ్లపై చెత్తా చెదారాన్ని తొలగించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పర్యవేక్షించారు.

ఘనంగా భీష్మ ఏకాదశి



పామిడిలో దేవతామూర్తుల ప్రాకారోత్సవ దృశ్యం

గుంతకల్లు రూరల్/పామిడి: గుంతకల్లు మండలంలోని కసాపురంలో మంగళవారం భీష్మ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో భీష్ముడి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళులర్పించారు. బెస్త సేవాసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్, మండల అధ్యక్షుడు సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి పునీత్, మాజీ అధ్యక్షుడు ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే పామిడి లోని తగ్గదేవాలయంలో ఉన్న అనంత గజగరుడ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనారాయణస్వామి దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు.

హోరాహోరీగా రాతిదూలం లాగుడు పోటీలు



రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న న్యాయవాది రవీంద్రారెడ్డి

యల్లనూరు: మండలంలోని చింతకాయమంద గ్రామంలో లక్ష్మీ చెన్నకేశవస్వామి వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి కల్యాణం, అన్నదానం, వృషభరాజులచే రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహించారు. రాతి దూలం లాగుడు పోటీలను గ్రామపెద్ద కేశవరెడ్డి కుమారుడు న్యాయవాది రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ చెన్నకేశవస్వామి ఉత్సవి గ్రహానికి కల్యాణం వైభవంగా సాగింది. అనంతరం నిర్వహించిన రాతిదూలం లాగుడు పోటీల్లో తాడిపత్రి రమేష్‌బాబుకు చెందిన వృషభాలు ప్రథమ బహుమతి రూ.60 వేలు గెలుచుకున్నాయి. అలాగే పీఆర్ పల్లె శివకొట్టి వృషభాలు రెండో బహుమతి రూ.40 వేలు, పీఆర్‌పల్లె నాగయ్యకు చెందిన మూడో బహుమతి రూ.20 వేలు, పెద్దపొలమడ మల్లేశ్వరరెడ్డి ఎద్దులు నాలుగో బహుమతి రూ.15 వేలు, ప్రొద్దుటూరుకు చెందిన గురివిరెడ్డి వృషభాలు ఐదో బహుమతి రూ.10 వేలు గెలుచుకున్నాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ భోగతి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'వైఎస్సార్ ఆసరా' సంబరాలు

గార్లదిన్నె: మండలంలోని కల్లూరులో ఉన్న వైఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం నాలుగో విడత 'వైఎస్సార్ ఆసరా' సంబరాలు నిర్వహించనున్నట్లు వెలుగు ఏపీఎం శ్రీరాములు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, సమన్వయకర్త వీరాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై మహిళా సంఘ సభ్యులకు మెగా చెక్ అందజేస్తారన్నారు. మండలంలోని మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

నేడు సీతారాముల విగ్రహ ప్రతిష్ట

పుట్లూరు: మండలంలోని చెర్లోపల్లిలో బుధవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలోని రామాలయం వద్ద సీతారామ లక్ష్మణ హనుమంత సమేత విగ్రహ ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవం చేపడతామన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి

యల్లనూరు: ప్రభుత్వ పథకాలు రైతులకు చేరాలంటే తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని, మండల వ్యవసాయాధికారి రామకృష్ణ సూచించారు. ఏఓ మాట్లాడుతూ ప్రతి రైతూ తప్పకుండా ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. మండలంలో 100మంది రైతులు కేవైసీ చేయించుకోలేదని త్వరగా ఈ-కేవైసీ చేయించుకుంటే ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారన్నారు. దగ్గర్లోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి పంటల నమోదు వివరాలను ట్యాబుల్లో పొందుపర్చుకోవాలన్నారు.

వివాహిత అదృశ్యం



శ్రావణి (ఫైల్)

పుట్లూరు: మండలంలోని శనగలగూడూరు గ్రామానికి చెందిన వివాహిత శ్రావణి కనిపించలేదని తండ్రి శ్రీరంగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ హేమాద్రి తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి శ్రావణి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎవరికైనా ఆమె ఆచూకీ తెలిస్తే 9440901890 నంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్‌ఐ తెలిపారు.

బైక్ బోల్తా.. ఒకరికి గాయాలు

గుత్తి: పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో మంగళవారం బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ఘటనలో బైక్ నడుపుతున్న శ్రీకృష్ణ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. రాయల చెరువు నుంచి గుత్తికి అతడు బైక్‌లో వస్తుండగా రోడ్డుకు అడ్డంగా పంది వచ్చింది. పందిని తప్పించబోయి బైక్ అదుపు తప్పి బోల్తాపడింది. ప్రమాదంలో గాయపడిన అతడిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తొండపాడు ఆలయ కమిటీ చైర్మన్‌గా పెద్ద నారాయణ



గుత్తిరూరల్: మండలంలోని తొండపాడులో ఈ నెల 26 వరకూ జరిగే బొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల కమిటీ చైర్మన్‌గా పెద్ద నారాయణను నియమించినట్లు ఈఓ దేవదాసు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేవాదాయ శాఖ నుంచి ఉత్తర్వులు అందాయన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పెద్ద నారాయణ, సభ్యులుగా మద్దిలేటి, వెంకటలక్ష్మి, తిరుపాలు, రంగప్ప, నాగమణి, వెంకటేష్, చిన్న రంగప్ప, లింగమ్మను నియమించారు. చైర్మన్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జూదరుల అరెస్ట్

గుంతకల్లుటౌన్: పట్టణంలోని రోటరీక్లబ్ వెనుక ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్న పట్టణానికి చెందిన అల్తాఫ్, అబ్దుల్, రవికుమార్, మహేష్‌ను మంగళవారం అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య తెలిపారు. జూదరుల నుంచి రూ.3,420 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

జేసీ సోదరులకు షాక్



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన యాడికికి చెందిన టీడీపీ వర్గీయులతో ఎమ్మెల్యే పెద్దారెడ్డి

- టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరిన 40 కుటుంబాలు

తాడిపత్రి అర్బన్: తాడిపత్రిలో జేసీ సోదరులకు గట్టి షాక్ తగిలింది. నందలపాడుకు చెందిన జేసీ సోదరుల ముఖ్య అనుచరుడు మాధవరెడ్డితో పాటు మరో తొమ్మిది కుటుంబాలు మంగళవారం తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమన్నారు.

యాడికిలో..

యాడికి మండలంలో కూడా టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. తూట్రాలపల్లి, రాయలచెరువు గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో యాడికి మండల నాయకులు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకట్రామిరెడ్డి, తూట్రాళ్లపల్లి సర్పంచ్ సంజీవరాయుడు, బాలా రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామ్‌ప్రసాద్, మహేష్, రాజేష్, మహేంద్ర, చిన్న కుటుంబాలతో పాటు మరో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



ఆకులేడు ఎస్సీ కాలనీ వాసులతో మాట్లాడుతున్న సమన్వయకర్త వీరాంజనేయులు

శింగనమల: పేదల పక్షపాతిగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని ఆకులేడు, మదిరేపల్లి, లోలూరు, చిన్నజలాలపురం, నాగులగుడ్డం, గురుగుంట్ల గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. తాను నిత్యం ప్రజలకు అందుబాటు లో ఉంటానన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, పథకాలు కొనసాగాలంటే జగనన్నను సీఎంగా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజినేయులు, వెంకటనారాయణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి సీఎం జగన్ పెద్దపీట



మాట్లాడుతున్న ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ రూ.73వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చివేశారని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అబ్బేదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీలో విద్యారంగ అభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి రూ.వెయ్యి కోట్లతో 39.52 లక్షల విద్యా కానుక కిట్లను సిద్ధం చేసి బడి తెరచిన మొదటి రోజునే ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసిందన్నారు. అలాగే జగనన్న అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, విద్యాకానుక, గోరుముద్ద, విదేశీ విద్యాదీవెన పథకాలు, మనబడి నాడు-నేడు ద్వారా కళాశాలలు, యూనివర్సిటీల్లో సమూల మార్పులు చేశారన్నారు. బైజూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్య అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఐటీ వింగ్ సభ్యులు జ్ఞానేశ్వరరెడ్డి, కోటేశ్వరరావు, కాశీరావు, గురుశంకర్, హెచ్‌ఎం సుంకన్న పాల్గొన్నారు.


అశ్వత్థంలో హుండీ కానుకల లెక్కింపు



కానుకలను లెక్కిస్తున్న అధికారులు

పెద్దపప్పూరు: అశ్వత్థంలో మాఘమాసం తొలి ఆదివారం తిరుణాల సందర్భంగా భక్తులు హుండీల్లో వేసిన కానుకలను మంగళవారం దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ,ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్యం నేతృత్వంలో లెక్కించారు. తాత్కాలిక హుండీల నుంచి రూ.4,97,659, శాశ్వ హుండీల ద్వారా 2,79,944 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు , గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పేదలకు వరం 'జగనన్న ఆరోగ్య సురక్ష'



పామిడి మండలం గజరాంపల్లిలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె: 'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు వరమని వైద్యులు అన్నారు. మండలంలోని కల్లూరు-3 గ్రామ సచివాలయంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు 438 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ డాక్టర్ మంజుల, స్పెషల్ డాక్టర్లు హరిక్రిష్ణ, మోహిత,సీహెచ్‌ఓ లోక్ నాథ్,ఆరోగ్య విస్తరణ అధికారి నాగేశ్వరరావు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పామిడి: మండలంలోని గజరాంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎద్దులపల్లి ప్రాథమిక వైద్యాధికారి వీ సుధాకర్, డాక్టర్ ఉదయార్క ఆధ్వర్యంలో వైద్యులు వెంకటరమణ, నితిన్‌కుమార్‌రెడ్డి 506 మందికి వైద్యపరీక్షలు చేపట్టారు కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.